క్లుప్తంగా

అవకాశం ఇవ్వండి.. సేవకుడిలా పనిచేస్తా

వరదయ్యపాళెం: ఒకసారి అవకాశం ఇస్తే సేవకుడిలా పనిచేస్తానని వైఎస్సార్ సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ప్రజలకు విన్నవించారు. ఆదివారం కేవీబీపురం మండలంలో కొండల్లో ఆదవరం, వేమలపూడి, ఎస్ఎల్‌పురం పంచాయతీల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న సంక్షేమ పాలనను వివరించారు. పార్టీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, ఎంపీపీ మునిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు మునెమ్మ, జిల్లా మహిళా కన్వీనర్ బుర్రా మాధవిరెడ్డి, నాయకులు డేవిడ్, లాల్‌బాబు యాదవ్, భాను ప్రకాష్ రెడ్డి, వెంకటరత్నం, అరుణ్‌కుమార్, సర్పంచ్‌లు రామ్మోహన్ వర్మ, ప్రవీణ్, వైస్ ఎంపీపీలు సరస్వతి, శ్రీనివాసులు, సర్పంచులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతో అగ్నిప్రమాదాలకు చెక్




శ్రీకాళహస్తి: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గుడ్లూరు మయూర్

శ్రీకాళహస్తి: అవగాహనతో అగ్నిప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరావు అన్నారు. పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం నేషనల్ ఫైర్ సర్వీస్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 1994 ఏప్రిల్ 14న ముంబాయి పోర్ట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి చాలా మందిని కాపాడారన్నారు. ఈక్రమంలో సిబ్బంది చాలామంది తమ ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. వారి త్యాగానికి గుర్తుగా ఏటా ఏప్రిల్ 14న అగ్నిమాపక నివారణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. నాగేశ్వరావు మాట్లాడుతూ ఈనెల 14నుంచి 20వ తేదీ వరకు పరిశ్రమలకు సంబంధించిన వారికి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఫైర్‌మెన్ నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

సత్యవేడులో..

సత్యవేడు: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముందు జాగ్రత్తలతో ప్రమాదాలను అరికట్టవచ్చని సత్యవేడు అగ్నిమాపక కేంద్రం అధికారి పి.రాజయ్య అన్నారు. ఆదివారం అగ్నిమాపక కేంద్రం ఆవరణలో వారోత్సవాలను ప్రారంభించారు. ముందుగా అగ్నిమాపక కేంద్రం ప్రాంగణంలోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. లీడింగ్ ఫైర్‌మెన్‌లు సి.పిచ్చాండి, ప్రసాద్, డీఓపీలు గోవిందరాజులు, జి.సుబ్రమణ్యం, ఎస్.సుబ్రమణ్యం, ఫైర్‌మెన్‌లు సరేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక వివక్షకు చరమగీతం





శ్రీకాళహస్తి: అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, రేణిగుంట: అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు అట్టడుగు వర్గాలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అంబేడ్కర్ చలువేనన్నారు. ఆయన చూపిన బాటలో సంక్షేమ ఫలాలను బడుగు బలహీన వర్గాలకు చేరవేస్తూ సీఎం జగనన్న భరోసా ఇస్తున్నారన్నారు. సామాజిక వివక్షకు చరమగీతం పాడుతున్నారని చెప్పారు. వైఎస్సార్ సీపీ నాయకులు అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, ఉన్నం వాసునాయుడు, షేక్ సిరాజ్‌బాషా, మాతయ్య, నాని, ఇర్ల మాధవయ్య, కంఠా ఉదయ్‌కుమార్, పఠాన్‌ఫరీద్, చుక్కల కిరణ్, గరికపాటి చంద్ర, ఫజల్, శివకుమార్‌యాదవ్, టైలర్ శ్రీను, లింగమనాయుడుపల్లి శీను, సాగిరాబీ, షర్మిలతాగూర్, రుషేంద్రమణి, బాబు, ముని, షరీఫ్, అబ్దుల్ కలాం, పులి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు: ఏర్పేడులో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, వికృతమాలలో ఐతేపల్లె గురునాథం, అంజిమేడులో బాలగురవయ్య, గున్నయ్య, సీతారాంపేటలో సునీల్, ప్రసాద్, ఏర్పేడులో అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు వాసు, గాలి రవి, శంకరయ్య, పెన్నగడంలో పెన్నగడం శ్రీధర్, మర్రిమందలో ఈశ్వర్, నచ్చనేరిలో పత్రా సిద్దయ్య, పరమాలపల్లిలో పరమాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేడ్కర్ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. అన్నదానం చేశారు.

అంబేడ్కర్ దార్శనికుడు

రేణిగుంట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గొప్ప దార్శనికుడని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. ఆదివారం రేణిగుంట చేపల మార్కెట్ సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో వ్యక్తులు, జాతుల మధ్య ఉన్న తారతమ్యాలను రూపుమాపేందుకు ఆయన గొప్ప మార్గాన్ని చూపారన్నారు. ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, జువ్వల దయాకర్‌రెడ్డి, బావజాన్, మస్తాన్, ఇన్న, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో..

మండలంలోని కుర్రకాల్వలో అంబేడ్కర్ యువజన సంఘ నాయకుడు కుర్రకాల్వ నాగరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా అంబేడ్కర్ స్టార్ కృష్ణ హాజరై అంబేడ్కర్ సేవలను కొనియాడారు. తూకివాకంలో వైఎస్సార్ సీపీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు టి.మోహన్‌బాబు ఆధ్వర్యంలో దళిత సంఘ నాయకులు, తూకివాకం దళితవాడ యువకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కరకంబాడి పంచాయతీ తారకరామానగర్‌లో ఎంపీటీసీ సభ్యుడు కన్నయ్య, కృష్ణమూర్తి, రవీంద్ర, రమేష్, సుబ్రమణ్యం ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

తొట్టంబేడులో..

శ్రీకాళహస్తి : తొట్టంబేడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, వైఎస్సార్ సీపీ మండల నాయకుడు ఉన్నం వాసుదేవనాయుడు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించారు. భారతజాతికి అంబేడ్కర్ చేసిన సేవలను పలువురు కొనియాడారు. సర్పంచ్ సుబ్బయ్య, నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏర్పేడు: నివాళులు అర్పిస్తున్న కిషోర్‌రెడ్డి, నాయకులు



ఏర్పేడు: అంబేడ్కర్ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో..



రేణిగుంట: తూకివాకం



రేణిగుంట: కుర్రకాల్వలో..



తొట్టంబేడులో..

బాబు కుట్రలకు ప్రజలే బుద్ధి చెబుతారు



నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ శ్రేణులు

శ్రీకాళహస్తి: మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాళ్ల దాడి గర్హనీయమని, కూటమి కుట్రలకు ప్రజలే బుద్ధి చెబుతారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వైఎస్ఆర్ సీపీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల్లో ఇలాంటి కుట్రలకు తెరలేపడం చంద్రబాబుకు అలవాటేనని ఆరోపించారు. చంద్రబాబు అంటేనే స్వార్థరాజకీయాలకు నిలువుటద్దమన్నారు. టీడీపీ కుట్రలను జనం బాగా గమనిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

దాడి గర్హనీయం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి గర్హనీయమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి అన్నారు. పార్టీ నాయకులతో ఆదివారం ఆయన దాడిపై నిరసన వ్యక్తం చేశా రు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్యంలో మంచివి కావని హితవు పలికారు. సచివాలయ కన్వీనర్ మామిళ్లపల్లి వెంకటేష్ నాయుడు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అంకయ్య, నాయకులు పసల కృష్ణయ్య, రామ్మూర్తి, బత్తిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాదరణను జీర్ణించుకోలేకే ..

నారాయణవనం: అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించిన సీఎం జగన్‌కు పెరుగుతున్న ప్రజాదరణను జీర్ణించుకోలేకనే బస్సు యాత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై పచ్చకూటమి దాడికి పాల్పడిందని సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక వైఎస్సార్ సర్కిల్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి రాజేష్ నిరసన తెలిపారు. జగన్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. రాజేష్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా బ్రహ్మరథం పడుతుండడాన్ని సహించలేకే దుండగులతో టీడీపీ దాడిని ప్రేరేపించి ఉంటుందని ఆరోపించారు. తన రక్షణను కూడా చూడకుండా ప్రజలతో మమేకమవుతున్న జగనన్నపై దాడి ఆటవికి చర్యగా ఉందని మండిపడ్డారు. జనం అన్నీ గుర్తిస్తున్నారని, ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఎంపీపీ దివాకర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, నాయకులు అన్నాదొరై, మండల సమన్వయకర్త వెంకటరమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



వరదయ్యపాళెంలో..

నల్లబ్యాడ్జీలతో నిరసన

ఏర్పేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని వైఎస్సార్ సీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఏర్పేడులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి పోలీస్ స్టేషన్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేశారు. నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ప్రజల్లో వస్తున్న స్పందన చూసి ఓర్వలేకే చంద్రబాబు అండ్‌కో రాళ్ల దాడి చేయించినట్లు తెలుస్తోందన్నారు. రాజకీయాల్లో సీఎం జగనన్నను ఎదుర్కోలేక భౌతిక దాడులకు దిగడం దారుణమన్నారు. పార్టీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, మాజీ అధ్యక్షుడు గురవారెడ్డి, నాయకులు నాగార్జునరెడ్డి, శ్రీమంతుల రామయ్య ఆచారి, పరమాల చంద్రశేఖర్, గాలి గుణశేఖర్ నాయుడు, గురునాథం, రమేష్, గాలి రవి, రాంబత్తెయ్య, యల్లయ్య పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

వరదయ్యపాళెం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి జరిపిన వారిని కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దాడిని ఖండిస్తూ ఆదివారం స్థానిక బస్టాండ్ ఆవరణలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, బీసీ సెల్ కన్వీనర్ శేఖర్ యాదవ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పాల సుబ్రమణ్యం రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, సోషల్ మీడియా కో–కన్వీనర్ శోభన్ యాదవ్ పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



ఏర్పేడు: నల్ల బ్యాడ్జీలతో నిరసన..

విద్యార్థి దశ నుంచే ప్రజాసేవలో ఉన్నా..

- గ్లోబల్ ప్రచారంలో బొజ్జల కుటుంబం దిట్ట
- బియ్యపు మధుసూదన్‌రెడ్డి



గజమాలతో ఘన స్వాగతం



వార్డు ప్రచారంలో బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాల్లో ఉన్నానని, ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యే వరకు వచ్చానని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో 16, 17, 18, 19వ వార్డుల్లో ఆదివారం ప్రజా ఆశీర్వాద పాదయాత్ర నిర్వహించారు. పెద్ద ఎత్తున నాయకులు, ప్రజలు స్వాగతం పలికారు. ప్రతివార్డులో క్రేన్లతో గజమాలలు వేసి హారతులు పట్టారు. జయరామరావువీధి వద్ద పెద్దెత్తున ముస్లిం మహిళలు ఎర్రనీళ్ల హారతి పట్టేందుకు రావడం విశేషం. అనంతరం జనార్దన్‌రావు పవార్ ఇంటి వద్ద ఆయనను కలిసి కాసేపు గడిపారు. కార్యక్రమం మొత్తం సీఎం జగన్‌పై జరిగిన దాడికి నిరసనగా ప్రచారం నిర్వహించారు. ఎవరు చేసినా హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. విద్యార్థి దశ నుంచే తాను ప్రజాసేవ చేశానని, ఆరోజుల్లో సైకిల్‌స్టాండ్, మహిళా విద్యార్థుల కోసం బాత్‌రూమ్‌లు కట్టించానని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాల్లో లేనప్పుడే ఆయన పేరుతో ట్రస్టు పెట్టి సేవ చేశానన్నారు. బొజ్జల సుధీర్‌రెడ్డి తాత,తండ్రులు పేరు చెప్పుకుని పబ్బం గడుపుకుంటున్నారన్నారు. శ్రీకాళహస్తిలో వ్యక్తిగతంగా సాయం చేసిన దాఖలాలు లేవని, 30 ఏళ్ల రాజకీయ జీవితంలో తాను ఐదేళ్లలో ఉన్నన్ని రోజులు కూడా వారు ప్రజలకు అందుబాటులో లేరని విమర్శించారు. నేడు ఎన్నికల సమయానికి వచ్చి కొందరు ఆకతాయిలను కొనుక్కొని గ్లోబెల్ ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ పాదయాత్రలో టీడీపీ నుంచి పలువురు వైఎస్సార్ సీపీలో చేరారు. నాయకులు అంజూరు తారక శ్రీనివాసులు, మిద్దెల హరి, వాసుదేవనాయుడు, లోకేష్‌యాదవ్, పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి, తిరుకాల మల్లికార్జున గౌడ్, నాని, సిరాజ్‌బాషా, గోరా, ఫజల్, నంద, రాముగుప్త, మునిరెడ్డి, రియాజ్, పఠాన్ ఫరీద్, మాధవయ్య, శంకర్, జింలేషా, లాల్‌బాషా, కలాం, అల్తాఫ్, కాలేశ, లక్కమనేని కృష్ణ, హరినాయుడు, కంఠా ఉదయ్, గరికపాటి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేదల దీవెనలే శ్రీరామరక్ష





రామకృష్ణాపురంలో ఎన్నికల ప్రచారంలో బియ్యపు శ్రీవాణిరెడ్డి, గజమాలతో నాయకుల స్వాగతం

రేణిగుంట: ఐదేళ్లుగా సంక్షేమ పథకాలు అందుకున్న పేదల దీవెనలే శ్రీరామరక్షగా మళ్లీ 2024లో జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపిస్తాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి అన్నారు. రేణిగుంట మండలం గురవరాజుపల్లె పంచాయతీ రామకృష్ణాపురం, ఎల్లమంద్యం పంచాయతీ లక్ష్మీపురంలో ఆమె ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామస్తులు గజమాలలు, కర్పూర హారతులతో స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల పాలనలో నవరత్నాలు రూపంలో అందిన లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని బలపరచాలని కోరారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి నవరత్నాలు పథకాలను తీసుకొచ్చి అర్హతే ప్రామాణికంగా పేదల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశారని అన్నారు. కరోనా సమయంలోనూ పథకాల లబ్ధిని అందించారని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారని పేర్కొన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సి.తిరుమలరెడ్డి, ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జువ్వల దయాకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, రైతు సలహా మండలి నియోజకవర్గ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, రహీం, యోగేశ్వరరెడ్డి, ప్రకాష్, సర్పంచులు డి.షైనాజ్‌బీ, భువనావతి, ఎంపీటీసీ భాస్కరయ్య, లీలావతి, గంగయ్య, సునీల్‌కుమార్, గుణశేఖర్, రామ్మూర్తి,సర్పంచులు మునిశేఖర్‌రెడ్డి, నగేషం, జాన్‌బాబు, ఇరానీ ఖాదర్, షబ్బీర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ బాటలో నడుద్దాం



వరదయ్యపాళెంలో అంబేడ్కర్‌కు నివాళి



సత్యవేడు: అన్నదానం



నాగలాపురంలో..

నారాయణవనం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా, ఆయన అడుగు జాడలల్లో నడుద్దామని సత్యవేడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం నారాయణవనం బైపాస్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచారు. అల్పాహారాన్ని అందజేశారు. రాజేష్ మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి అంబేడ్కర్ చేసిన మేలు మరువలేనిదన్నారు. అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుస్తూ వర్ణ, వర్గ విభేదాలకు తావు లేకుండా సీఎం జగనన్న పాలన సాగించారని పేర్కొన్నారు. పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, నాయకులు అన్నాదొరై, మండల సమన్వయకర్త వెంకటరమణ, చిన్నదొరై, సుబ్రమణ్యం యాదవ్, రాజా, పీజీ బాబు, ఆర్ముగం, అయ్యప్ప, తిరువెంగడం, ఏలుమలై, కేశవులు, సర్పంచ్‌లు సాయిరవి, నాగూరు, గుణశేఖర్, సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శివశంకర్, పొన్నుస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని తిరువట్యం దళితవాడలో ఆయన విగ్రహాన్ని గ్రామస్తులు ఆవిష్కరించారు. భారత రాజ్యాంగంతో దేశ ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని గ్రామస్తులకు స్ఫూర్తిని వ్వాలని విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామ నివాసి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సారకాయలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగూరు, మాజీ సర్పంచ్ తిరువెంగడం, ఉపసర్పంచ్ చీరాలయ్య, గ్రామ యువకులు తదితరులు పేర్కొన్నారు.



నారాయణవనం: నివాళులర్పిస్తున్న సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్, నాయకులు

సత్యవేడులో..

సత్యవేడు: అంబేడ్కర్ జీవితం ఆదర్శనీయమని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. సత్యవేడులో అబేడ్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు బందెల బాలయ్య, కార్యదర్శులు రమణ, జోషప్, కోఆర్డినేటర్ జేవీ. అరుణ్ నాథన్, ట్రెజరర్ ఈ.గోవిందస్వామి, శేఖర్, సన్యాసయ్య, వాసు, పళణి, కే.దాము, శాంతి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురంలో..

నాగలాపురం: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. సర్పంచ్ చిన్నదొరై సుధా, నాయకులు మహేష్ రెడ్డి, శ్యామ్, ఆనందయ్య, కులశేఖర్, దేశప్పన్, హరిబాబు, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: మండలంలోని నీరువాయి దళితవాడలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు గజమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు కేవీ చలపతి రాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, జేసీఎస్ కన్వీనర్ తొప్పయ్య, మోహన్, సర్పంచ్ కిరణ్‌కుమార్, నాయకులు రమేష్ రాజు, శోభన్, మోహన్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, వెంకటేష్, గోవింద స్వామి, త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు. గోవర్ధ నగిరిలో సచివాలయ కన్వీనర్ మునిచంద్రశేఖర్, మండల కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: పల్లమాల గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. సత్యవేడు నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్, నాయకులు గోపాల్‌రెడ్డి, గురునాథం, బాబురెడ్డి, సంజీవయ్య, గురవయ్య, సిద్దేశ్వర్, పరందామయ్య, పాండు, కోటేశ్వరరావు, హేమంత్, వేంకటేష్ పాల్గొన్నారు. అనంతరం బుచ్చినాయుడుకండ్రిగలో అన్నదానం చేశారు. కనమనంబేడులో, కాంపాళెం దళితవాడలో జయంతి వేడుకలను నిర్వహించారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేడ్కర్ సంఘం నాయకుడు చిన్నా ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచారు. సంఘం నాయకులు చెల్లయ్య, వెంకటేశ్వర్లు, ముద్దుకృష్ణ, బందిల సురేష్, కిషోర్, దుద్దు వేణు, జగన్నాథం, శ్యామ్ సుందర్, వెంపల్ల చిన్నయ్య, గంగాధరం, బందిల కుమార్,గుత్తి త్యాగ రాజు, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.



పిచ్చాటూరు: నీరువాయిలో



బీఎన్‌కండ్రిగ: పల్లమాలలో..



నారాయణవనం: తిరువట్యంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ